విషయము నెం. 210

రి.క.నెం.6219/89/ఎ.పం.-II,

విషయము :- ఉడా - సిరిపురం జంక్షనుకు దగ్గరలో గురజాడ కళాక్షేత్రం నకు నూరునను మరియు ఆర్.టి.ఓ.ఆఫీసునకు ఎదురుగు గల స్థలమును, ఇండియన్ ఆయిల్ కార్పోరేషను, విశాఖపట్నం వారికి కార్యాలయము భవనములు కట్టుకొనుటకుగాను - కేటాయించుటను గూర్చి.

—

ఎజెండా నోటు :

సీనియర్ డివిజినల్ మేనేజరు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, విశాఖపట్నం వారు వారి లేఖ తే/28-01-1992దిలో వారియొక్క కార్యాలయము భవనంలు కట్టుకొనుటకుగాను, వుడా కాంప్లెక్సు పరిసరములలో 2500 చ॥గ॥ల స్థలమును కొనుగోలు పద్ధతిపై కేటాయించవలసినదిగా కోరడమైనది.

ఈ కార్యాలయపు ఉత్తర్వు రే.క.నెం.755/91/ఎ.యు-II, తే/14-05-1991ది ద్వారా ఆంధ్ర విశ్వవిద్యాలయము నివాస భవనములకు ఎదురుగాను, ఉద్యోగభవనము కార్యాలయము భవనమునకు ప్రక్కగాను గల 2500 చ॥గ॥ల స్థలమును తాత్కాలికముగా ఇండియన్ ఆయిల్ కార్పోరేషను, లిమిటెడ్, విశాఖపట్నం వారికి గజము ఒక్కంటికి రూ.1900 (రూపాయలు పందొమ్మిది వందలు) చొప్పున కేటాయించడమైనది. తదుపరి ఈ స్థలమును ఉడా వారి కార్యాలయపు భవనముల వినియోగమునకై ఉపయోగించుటకు నిర్ణయించినందున తాత్కాలిక కేటాయింపును విరమించు కొనడమైనది.

ఉద్యోగ భవన కాంప్లెక్సునకు మరియు ఆల్ ఇండియా రేడియో భవనములకు దగ్గరలో గల గురజాడ కళాక్షేత్రమునకు నూరుగాను, మరియు ఆర్.టి.ఓ.ఆఫీసునకు ఎదురుగాను, మరియు హెచ్.పి.యల్.కార్యాలయమునకు ప్రక్కగాను, గల ఎ.1-94 (9390 చ॥గజములు) స్థలమును కార్యాలయ భవనములు కట్టుకొనుటకు అనువైనదిగా ఎంచి అందు ఇన్‌స్టిట్యూషనల్ వినియోగమునకు వీలుగా 3 ప్లాట్లు గల లేఅవుట్‌ను తయారు చేయడమైనది.

వివరములు ఈ క్రింద నీయబడినవి.

| ప్లాటు నెం. | విస్తీర్ణము. |
|---|---|
| 1 | 1508 చ.మీ.లు లేక 2998 చ.గజములు. |
| 2. | 2656 చ.మీ. లేక 3175 చ.గజములు |
| 3 | 2700 చ.మీ.లు లేక 3175 చ.గజములు. |

దయ చేసి పేజీ చూడుడు ..2/-

65



యిండియన్ ఆయిల్ కార్పొరేషన్, విశాఖపట్నం వారి అభ్యర్థన మేరకు 2508 చ.మీ. విస్తీర్ణము గల ప్లాటు నెం.1ని యిండియన్ ఆయిల్ కార్పొరేషను, విశాఖపట్నం వారికి వారి కార్యాలయ భవనములు కట్టుకొనుటకుగాను, చ.గ.ఒక్కింటికి రూ.2000/-లు చొప్పున యిచ్చుటకు నిర్ణయించి వారి యొక్క సమ్మతిని తెలియజేయవలసినదిగా కోరడమైనది.

యిందులకు యిండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు వారి లేఖ తే/12-10-1992 ద్వారా వారు పై స్థలమును చ.గ. ఒక్కింటికి రూ.2000/-లు చొప్పున తీసుకొనుటకు వారి యిష్టతను తెలియపరిచిరి. మరియు స్థల ఖరీదులో కొంత భాగముగా రూ.5,00,000/-లను తే/12-10-1992దీన చెల్లించినారు.

పైన తెలిపిన స్థలమును యిండియన్ ఆయిల్ కార్పొరేషన వారికి వారి కార్యాలయపు భవనములు కట్టుకొనుటకుగాను, ఉడా [illegible] ఆమోదము తీసుకొనకుండా చ.గ.ఒక్కింటికి రూ.2000/-లకు కేటాయించుటకుగాను, ఉపాధ్యక్షులు, ఉడా వారు తీసుకొను నిర్ణయమును ఉడా బోర్డు ఆమోదించి ఖరారు చేయవలసినదిగా కోరడమైనది.

210 ఆమోదించి ఖరారు చేయడమైనది.